ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 03.11.2024 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రంలో త్వరలోనే నూతన విద్యుత్ విధానం తీసుకువస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు.
2. వరంగల్ నగరాన్ని రాష్ట్రానికి రెండవ రాజధానిగా అభివృద్ధి చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.
3. సంక్రాంతి తర్వాత రెషన్ కార్డు ఉన్న ప్రతీ ఒక్కరికి సన్న బియ్యం పంపిణీ చేస్తామని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు.
4. రాష్ట్రంలో వరిధాన్యం కొనుగోలు ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని , తాలు , తరుగు తేమతో సంబంధం లేకుండా ప్రతి గింజను కొనుగోలు చేయాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

<u>నల్లగొండ-మంత్రులు</u>

రాష్ట్రంలో త్వరలోనే నూతన విద్యుత్ విధానాన్ని తీసుకువస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. వచ్చే ఏడాది మే నెల నాటికి యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ ద్వారా పూర్తిస్థాయిలో 4 వేల మెగావాట్ల విద్యుత్ ను గ్రిడ్ కు అనుసంధానం చేస్తామని ప్రకటించారు. నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద ప్రభుత్వం నిర్మిస్తున్న యాదాద్రి థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రంలో ఒకటో యూనిట్ అనుసంధాన కార్యక్రమాన్ని మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఉత్తమ్ కుమార్ రెడ్డి లతో కలిసి విక్రమార్క ఈ రోజు ప్రారంభించారు. ముందుగా యాదాద్రి పవర్ ప్లాంట్ స్టేషన్ ను ఏరియల్ సర్వే ద్వారా మంత్రులు పరిశీలించారు. అనంతరం యాదాద్రి పవర్ ప్లాంట్ స్టేషన్ కు చేరుకొని వైటిపిఎస్ టేక్ ఆఫ్ పాయింట్ వద్ద యాదాద్రి పవర్

ప్లాంట్ స్టేషన్ కు బొగ్గును తరలించే రైలును జెండా ఊపి ప్రారంభించారు. తర్వాత సంస్థ ఇంజనీర్లు, ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని విద్యుత్ ఉత్పాదనను చేపడుతున్నామన్నారు.

(పిటిసి, నల్లగొండ జిల్లా)

<u>వరంగల్ - మంత్రి పొంగులేటి</u>

వరంగల్ నగరాన్ని రాష్ట్రానికి రెండవ రాజధానిగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర రెవెన్యూ , గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్ కు దీటుగా అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. ఈరోజు వరంగల్ లో భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న అనంతరం భద్రకాళి ఆలయం చుట్టూ నిర్మించబోతున్న మాడవీధుల పనులను పరిశీలించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చారిత్రక వరంగల్ నగర అభివృద్ధి పై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. రాష్ట్రంలో హైదరాబాద్ తర్వాత పెద్ద నగరం వరంగల్ అన్నారు. వరంగల్ లో రోడ్లు , రైల్వే, ఇతర మౌలిక వసతులు ఉన్నాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అనుమతిస్తే మామునూరు విమానాశ్రయం కూడా త్వరలోనే అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు.

(పీటీసీ, వరంగల్)

<u>మంత్రులు-సూర్యపేట</u>

రాష్ట్ర చరిత్రలోనే ఈ సీజన్లో 150 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం దిగుబడి వచ్చిందని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. సంక్రాంతి తర్వాత రెషన్ కార్డు ఉన్న ప్రతీ ఒక్కరికి సన్న బియ్యం ఇస్తామని ప్రకటించారు. సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గంలో గడ్డిపల్లి గ్రామంలో ఎస్ సి , ఎస్టి, బిసి, మైనారిటీ ఇంటిగ్రెటెడ్ రెసిడెన్సియల్ స్కూల్ల నిర్మాణానికి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క , మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఉత్తమ్ కుమార్ రెడ్డి శంకుస్థాపన చేశారు. గడ్డిపల్లిలో దేశంలోనే ప్రతిష్టాత్మకమైన ఇంటిగ్రెటెడ్

స్కూల్ ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉందని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. 25 ఎకరాల్లో 200 కోట్ల రూపాయాలతో నిర్మించే ఈ పాఠశాలలో నిరుపేద విద్యార్థులు ఆంగ్ల మాధ్యమంలో అత్యున్నతమైన విద్యను అభ్యసించే అవకాశం కలుగుతుందని భట్టి విక్రమార్క చెప్పారు.

(పీటీసీ, సూర్యాపేట)

<u>యాదాద్రి-సీఎం పర్యటన ఏర్పాట్లు</u>

యాదాద్రి భువనగిరి జిల్లాల్లోని యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకోవడానికి ఈనెల 8వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్నారు. ఈ నేపథ్యంలో హెలిప్యాడ్ స్థలాన్ని సంబంధిత అధికారులతో కలిసి ఆలేరు ఎమ్మెల్యే , ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఈరోజు పరిశీలించారు.

(పీటీసీ యాదాద్రి భువనగిరి)

<u>మంచిర్యాల-ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్</u>

రాష్ట్రంలో ముఖ్యమంత్రి మార్పు ఉండదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత , మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి ముఖ్యమంత్రిపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఐదు సంవత్సరాలు కొనసాగుతారని ఈరోజు తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు.

(పిటిసి, మంచిర్యాల జిల్లా)

<u>**బీజేపీ ఓబీసీ మోర్చా**</u>

రైతులకు, విద్యార్థులకు, నిరుద్యోగులకు ఇచ్చిన వాగ్దానాలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేకపోయిందని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు , రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్ విమర్శించారు. రైతులకు రైతుబంధు పెంపు, రుణమాఫీ, ప్రభుత్వ ఉద్యోగాల కల్పన చేస్తామని ప్రభుత్వం హామి ఇచ్చినప్పటికి అన్ని రంగాల్లో విఫలమైందని అన్నారు. రైతుబంధు ప్రయోజనాలు లభించడం లేదని, రుణమాఫి పూర్తిగా అమలు కాలేదని డాక్టర్ లక్ష్మణ్ అన్నారు.

(పీఎన్)

<u>ధాన్యం కొనుగోళ్లు-బండి సంజయ్</u>

రాష్ట్రంలో వరిధాన్యం కొనుగోలు ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని , తాలు, తరుగు తేమతో సంబంధం లేకుండా ప్రతి గింజను కొనుగోలు చేయాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వ జాప్యానికి నిరసనగా రైతుల పక్షాన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ వ్యాప్తంగా రేపు అన్ని మండల కార్యాలయాలకు వెళ్లి తహిసిల్దార్లకు బీజేపీ శ్రేణులు వినతి పత్రాలు ఇవ్వాలని పిలుపు నిచ్చారు. రాష్ట్రంలో వరి కోతలు ప్రారంభమై నెల రోజులు కావొస్తున్నా ఇప్పటికీ ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం కాకపోవడం పై ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యంతో కొనుగోలు కేంద్రాలన్నీ నిండిపోయి స్థలం లేక ధాన్యం తీసుకొచ్చిన రైతులు రోడ్లపై రాశులుగా పోస్తున్నారన్నారని , వర్షంతో అవి తడిపోతున్నాయని చెప్పారు. కాబట్టి తక్షణమే ధాన్యం కొనుగోళ్లను ప్రారంభించాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు తాలు , తరుగు, తేమతో సంబంధం లేకుండా తడిసిన ప్రతి గింజను కూడా కొనుగోలు చేయాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. అలాగే, అన్ని రకాల వడ్లకు కూడా బోనస్ చెల్లించి ఎన్నికల హామీని నెలబెట్టుకోవాలన్నారు.

(పిటిసి, కరీంనగర్)

<u>ధాన్యం కొనగోళ్లు-హరీశ్ రావు</u>

కాగా, కొనుగోళ్లు కేంద్రాల్లో ధాన్యం కొనేవారు లేక రాష్ట్రంలో రైతుల పరిస్థితి గాలిలో దీపంలా గా మారిందని బీఆర్ఎస్ నేత , మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. ఈరోజు సిద్దిపేట జిల్లాలోని బద్దిపడగలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన హరీశ్ రావు అక్కడి రైతులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. పంట చేతికి వచ్చి నెల రోజులు కావస్తున్నా ప్రభుత్వం ధాన్యం సేకరణ ప్రక్రియను పూర్తిగా ప్రారంభించలేదన్నారు. ఒక్క సిద్దిపేట జిల్లాలోనే 9 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండితే ప్రభుత్వం ఇప్పటికి కేవలం 800 మెట్రిక్ టన్నులే కొనుగోలు చేసిందన్నారు.

(డెస్క్)

<u>సిరిసిల్ల-కొనుగోలు కేంద్రాలు</u>

కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు చేయాలంటూ రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం పదిర గ్రామం వద్ద రైతులు ధర్నా చేపట్టడంతో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తక్షణమే స్పందించారు. సిరిసిల్ల నియోజకవర్గ పరిధిలోని ఎల్లారెడ్డిపేట, ముస్తాబాద్, గంభీరావుపేట మండలాల్లోని పలు గ్రామాలలో వరి ధాన్యం కేంద్రాలలో కొనుగోళ్లను ప్రారంభించారు.

(పిటిసి, రాజన్న సిరిసిల్ల)

<u>ధాన్యం-మంచిర్యాల కలెక్టర్</u>

వరిధాన్యం కొనుగోలు చేసే సమయంలో నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సదుపాయాలు కల్పించాలని తెలిపారు.

(పిటిసి, మంచిర్యాల)

సిరిసిల్ల-కేంద్ర బ్రుందం పర్యటన

రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం బంజేరు , వీర్నపల్లి గ్రామాలలో ఈ రోజు కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ - నేషనల్ లెవెల్ మానిటరింగ్ టీమ్ ప్రతినిధులు పర్యటించారు. ఆయా గ్రామాలలో నర్సరీ , పల్లె ప్రకృతి వనం , సేంద్రియ ఎరువు తయారీని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఉపాధి కూలీలు , ఐకేపీ రుణాల సద్వినియోగంతో ఆర్థికంగా రాణిస్తున్న మహిళలతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు అమలు జరుగుతున్న తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించి. పలువురు లబ్ధిదారులతో మాట్లాడారు.
(పిటిసి, రాజన్న సిరిసిల్ల జిల్లా)

వనపర్తి-విద్యుత్ దినోత్సవం

వనపర్తి జిల్లా ప్రజలు విద్యుత్ సమస్యలను గ్రీవెన్స్ రిడ్రూస్సెల్ ఫోరమ్, పిర్యాధుల పరిష్కార వేద్య అంబుడ్స్ మెన్ ద్వారా పరిష్కరించుకోవాల ని వనపర్తి జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజినీర్ (ఎస్ ఈ) రాజశేఖరం సూచించారు. ఈ రోజు విధ్యుత్ వినియోగదారుల దినోత్సాన్ని పురస్కరించుకొని వనపర్తిలో వినయోగదారుల సదస్సు నిర్వహించారు.
(పీటీసీ, వనపర్తి)

మంచిర్యాల-ఇండోర్ స్టేడియం

మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఇండోర్ స్టేడియం నిర్మాణం కోసం సాయికుంటలో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఈరోజు స్థల పరిశీలన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 300 కోట్ల రూపాయల వ్యయంతో 650 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం పనులు ఈనెలాఖరులో ప్రారంభవుతాయని తెలిపారు.

(పీటీసీ, మంచిర్యాల)

## DEVADULA PROJECT :

The gate wall of Devadula project leaked in Peddakodepaka suburb of Sayampeta mandal of Hanamkonda district today spewing jets of water for about an hour. According to reports, as part of phase-2 of the Devadula project, construction of a pipeline was undertaken to move water from the Chalivagu project in the suburb of Jogampally to Dharmasagar. Tthere was an electrical issue in the Devadula substation at the Chalivagu project and the gate wall started leaking due to high pressure water flow from the motors since moring. As a result, water gushed out with high intensity damaging the nearby agriculture fields. Villagers informed the irrigation department officials who in turn rushed to the spot and immediately stopped the motors and took up repair works. 10 PTC/WRGL

## FOOD POISONING :

The number of students falling ill due to alleged food poisoning at a tribal welfare department-managed hostel cum school in Wankidi mandal in Komaram Bheem District rose to 60. The condition of one of the students was learnt to be critical. Sources said 15 more students took ill after consuming contaminated dinner at the hostel yesterday. Forty-five students fell sick on Firday and were admitted to a primary health centre in Wankidi mandal centre and discharged by evening. The students complained of stomach ache, vomiting and diarrhoea after they had dinner. However, one student Shailaja was shifted to a hospital in Mancherial as her medical condition deteriorated, while Parvathi was undergoing treatment at a hospital in Kaghaznagar in the district. Another student Kova Laxmi was being treated at district headquarters hospital in Asifabad. Shailaja is said to be on a ventilator, battling for life.Meanwhile, Integrated Tribal Development Agency (ITDAO)-Utnoor Project Officer Khusbu Gupta inspected the hostel and instructed officials concerned to take steps to ensure hygiene in the kitchen yesterday. She asked officials to take measures to prevent recurrence of similar incidents in the future. 15 PTC

T & U:25

## **BJP OBC Morcha :**

National President of the BJP OBC Morcha Laxman today criticised Congress government in the State accusing it of failing to deliver on promises to farmers, students and the unemployed. He said the government promised loan waivers, increased farmer support, and job creation, it has fallen short across all fronts. In a statement, Laxman said that despite promises, many farmers still lack access to Rythu Bandhu benefits, and the loan waiver program remains incomplete. Referring to Revanth Reddy's claim of creating 50,000 jobs, Laxman demanded proof that notifications and exams for these positions were consistently conducted. 08

PN

## BANDI SANJAY :

Union Minister of State for Home Affairs, Bandi Sanjay Kumar, reacted sharply to AIMIM leader Asaduddin Owaisi's recent remarks questioning the Prime Minister Narendra Modi government's decision to allow non-Muslims in the Waqf Board while advocating Hindu-only representation in the Tirumala Tirupati Devasthanams (TTD). In a statement, Bandi Sanjay condemned Owaisi's attempt to compare TTD, a revered Hindu temple trust, with the Waqf Board, emphasizing that TTD is a sacred site devoted to Lord Venkateswara, while the Waqf Board deals with land matters. Sanjay further criticized Owaisi's call for Hindu representation on the Waqf Board, highlighting the lack of any provision for non-Muslims in the TTD. He explained that the central government's intention in amending the Waqf Board Bill is to ensure that Waqf lands benefit the poorer Muslim community, the statement release yesterday added.

11 PN

T&U:44



## **THERMAL:**

Deputy Chief Minister Bhatti Vikramarka today said 4000 MW thermal electricity from the Damcherla Thermal Station in Nalgonda district will be synchronized to the electricity grid by May next year. The Deputy Chief Minister along with ministers Komati Reddy Venkat Reddy and Uttam Kumar Reddy started synchronisation of unit-1 of the Thermal project. Later the ministers' team took an aerial view of the thermal project. The Deputy Chief Minister also started a coal railway wagon at the thermal station. He held a review meeting with the officials there. Later deputy chief minister told newsmen that the government will soon bring out a new electricity policy. Keeping in mind the electricity

demand, the government is generating power and as per estimated by 2028-29 about 22488 MW demand will be there in the State. He said the government keeping in mind the agriculture, industry and household demands the Government has planned to supply uninterrupted electricity.PTC/NLG

**PADDY:** Union Minister of State for Home Affairs Bandi Sanjay Kumar expressed concern on the delay in paddy procurement in the State. In a statement, the Minister said although the government declared that 7,572 paddy procurement centres would be set up across the State so far only 4,598 of these centres are operational, and procurement has not yet started. Farmers, he said, were left waiting with harvested paddy piled up at the centres and many farmers have had to leave their crops along the roadside. Recent rains have worsened the situation, soaking paddy in several districts and damaging large portions of the harves, he noted. In the Karimnagar parliamentary constituency, including Choppadandi, Sircilla, Manakondur, and Huzurabad, thousands of acres of paddy have been waterlogged, with soaked crops left drying in plain. He called for immediate action to initiate paddy procurement and urged the government to honour its election promises by buying every grain of paddy, regardless of factors like chaff, shrinkage, or moisture content. To protest the delay, he announced that BJP cadres in the Karimnagar constituency would launch agitation programs. As part of these efforts, BJP members will submit representations to Tahsildars at all Mandal offices in the constituency tomorrow, he said.PN